రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ ప్రావీణ్య




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 308 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శనివారం 02 నవంబర్ 2024



- వెల్లడించిన కాంగ్రెస్ పార్టీ

"

# 3 నుంచి వయనాడ్‌లో ప్రియాంక ప్రచారం

**తిరువనంతపురం,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నవంబర్ 3 నుంచి వాయనాడ్ లోక్ సభ ఉపఎన్నికల ప్రచారం మొదలెట్టనున్నది. ఆమె వెంట ఆమె సోదరుడు రాహుల్ గాంధీ కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ విషయాన్నికాంగ్రెస్ పార్టీ శుక్రవారం తెలిపింది. ప్రియాంక గాంధీకి ఇదే తొలి ఎన్నికల ప్రచారం. ఇదివరలో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేయలేదు. కాకపోతే ప్రచార సభలలో పాల్గొన్నారు. కాగా ఎల్ డిఎఫ్ అభ్యర్థి సత్యన్ మోకేరి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మాదిరిగానే ప్రియాంక గాంధీ కూడా వాయనాడ్ కు ఓ అతిథిలా వచ్చి వెళ్లిపోతుందన్నారు. బిజెపి అభ్యర్థి నవ్యా హరిదాస్ కూడా ప్రియాంక గాంధీ ఓ పండుగలా వచ్చి వెళ్లిపోయేదేనన్నారు.ఇదిలావుండగా సిపిఐ(ఎం) నుంచి దూరమైన నీలాంబుర్ స్వతంత్ర ఎంఎల్ఏ పి.వి.అన్వర్ ఇప్పటికే ప్రియాంకకు మద్దతును తెలిపారు. వాయనాడ్ నియోజకవర్గానికి ఓటింగ్ నవంబర్ 13న ఓటింగ్ జరుగనున్నది.

# ఏం ఉద్ధరించారని పాదయాత్ర

## కెటిఆర్ ప్రకటనపై మండిపడ్డ బండి



**కరీంనగర్,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తారంటూ కెటిఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారని నిలదీసారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించగా...ఈ వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు. బండి సంజయ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. 'మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్‌ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్‌ను జనం ఛీధరించుకుంటున్నారు' అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆరు గ్యారంటీలను అమలు వివరాలు 2లో

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

- రైతులను నట్టే ముంచి ..డైవర్షన్ పాలిటిక్స్
- వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన
- అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కెటిఆర్



**హైదరాబాద్,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, వివరాలు 2లో



# నగరంలో మారిన వాతావరణం.. ఒక్కసారిగా వర్షం

**హైదరాబాద్,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో ఒక్కసారిగా వాతవరణం మారి భారీ వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారింది. చాలా చోట్ల ఉన్నట్టుండి వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కొండాపూర్, మాదాపూర్, అమీర్ పేట్, పంజాగుట్ట, మియాపూర్, ఖైరతాబాద్, లక్డీకపూల్‌తో పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాతావరణ శాఖ చెప్పినట్లే.. మూడు రోజులపాటు వర్ష సూచనలో భాగంగా హైదరాబాద్ సిటీలో వర్షం పడుతుంది. సిటీ వ్యాప్తంగానే కాకుండా సిటీ శివార్లలోనూ జోరు వాన పడింది. దీపావళి తర్వాత రోజు వర్షంతో.. గాలిలో పొల్యూషన్ తగ్గిపోతుందని.. అంటున్నారు.

# గురుకుల విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు

- 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి




# టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

- కార్గో సేవల విస్తరణపై దృష్టి
- పార్శిళ్లు నేరుగా ఇంటికి చేర్చనున్నట్లు ప్రకటన




**హైదరాబాద్,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్సిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయించింది. దీపావళి పండగ సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ నుంచి ఈ సేవలను ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే వివరాలు 2లో

# శాంతి భద్రతలను పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలి

పీస్ కమిటీ సభ్యులకు నగర పోలీసుల సూచన




# చందానగర్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందన్న పోలీసులు




# కెటిఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు నమ్మరు

సొంత కుటుంబంపైనే కెటిఆర్‌కు నమ్మకం లేదు

మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు



**సంగారెడ్డి,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేటీఆర్‌కు కాంగ్రెస్ పది నెలల పాలనే విసుగొస్తే.. బీఆర్ఎస్ పాలనను ప్రజలు ఎలా భరించారో గుర్తు చేసుకోవాలని మెదక్ ఎంపి రఘునందన్ రావు నిలదీశారు. కేటీఆర్ మోకాళ్ల యాత్ర చేసిన ప్రజలు విశ్వసించరని విమర్శించారు. కేటీఆర్‌కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై వివరాలు 2లో

## ఏం ఉద్ధరించారని పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్‌కుఉందా అని కూడా ప్రశ్నించారు. రైతుభరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రజలతో కేటీఆర్ స్పష్టం చేశారు. బిజెపి ఈ ప్రకటనపై ఘాటుగానే స్పందిచింది.

## టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)




కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసుల్ చేస్తామని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. కార్గో సేవలతో టీజీఎస్ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఈ కార్గో సేవల వలే... పార్సిళ్ల సేవలతో హోమ్ డెలివరీ చేస్తే.. సంస్థకు మరింత ఆదాయం వస్తుందని టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకం అమలు చేస్తుంది. ఈ పథకం వల్ల సంస్థకు నష్టం వస్తుందనే ప్రచారం ఉన్నా ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో సంస్థ వివిధ మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులోభాగంగా పార్సిళ్లను హోమ్ డెలివరీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అలాగే వివిధ ప్రాంతాల నుంచి రాత్రి సమయంలో నగరానికి చేరుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్యలు ఎదుర్కొనే వారు.. 040 69440000, టోల్ ఫ్రీ నెంబర్ 8008432929, 040-30102829 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం వల్ల ఆ యా మార్గాల్లో రాత్రి వేళ్లలో బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని వివరిస్తున్నారు.

## చందానగర్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

### - డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందన్న పోలీసులు



**హైదరాబాద్,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ శివారు చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. నిందితుడి నుంచి 155 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన కృష్ణారామ్ గురువారం హైదరాబాద్‌కు వచ్చాడు. తనతో పాటు ఎండీఎంఏ డ్రగ్స్ తీసుకువచ్చి విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారంతో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు లింగంపల్లి గుల్ మోహర్ పార్క్ వద్ద ఇంట్లో తనిఖీలు చేపట్టారు. మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని చందానగర్ పోలీసులకు అప్పగించారు. నిందితుడు కృష్ణారామ్‌తో పాటు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. మరో మగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నారు. మెయిన్ పెడ్లర్ కృష్ణారామ్‌కు నిందితులు లోదారం రామ్, విక్రమ్ సింగ్, పునిత్, సమీర్ రామ్ సింగ్ డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని చందానగర్ సీఐ పాలవెల్లి తెలిపారు. ఈ కేసులో నిందితులైన సమీర్, లోదా రామ్‌ను చౌటుప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. ఆ ఇద్దరినీ పీటీ వారెంట్‌తో అదుపులో తీసుకొని విచారిస్తామని చెప్పారు. కృష్ణారామ్ స్నేహితుడు రూపారాం డ్రగ్స్ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు సీఐ వివరించారు.

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఈ సీజన్లో 91 లక్షల 28 వేల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి.. అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. 'రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో చూడండి' అని వ్యాఖ్యానించారు. దళారులతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం లేదని.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజిబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రజలపక్షాన కొట్లాడటమే ప్రస్తుతం తమముందున్న బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. 'పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి పాదయాత్ర నిర్వహిస్తానని అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారు. పార్టీ నేతలపై వేధింపులు,అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు.నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని చెప్పారు. చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదు. కానీ మూసీ లూటిఫికేషన్‌కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కాం అవుతుంది. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది. ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టుకోలేదు. కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్ధయగా దోచుకున్నదని కెటిఆర్ దుయ్యబటారు.

# గురుకుల విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు

- **40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు**
- **గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు**
- **మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్,



కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ది జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

## కెటిఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు నమ్మరు

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై రఘునందన్ రావు సెటైర్లు గుప్పించారు. శుక్రవారం సంగారెడ్డిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు రాజకీయాలు బంద్ చేయాలని ఉందని కేటీఆర్ అన్నారని.. బంద్ చేయ్ ..ఎవరు వద్దు అనలేదు కదా అని ప్రశ్నించారు. కేటీఆర్.. అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కోవాలని ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు గుప్పించారు. అధికారంలో ఉన్న పదేళ్లు కేటీఆర్‌కు ప్రజలను కలిసే సమయం దొరకలేదా అని ప్రశ్నించారు. 'మీ నాన్న 10 నెలలుగా ఫామ్‌హౌస్‌లో ఉన్నారు..ఏమైనా నష్టం జరిగిందా' అని నిలదీశారు. కేటీఆర్ వచ్చింది ప్రజల కోసం కాదని.. ఆయన వచ్చింది డబ్బులు, అధికారం కోసం, ఫామ్‌హౌస్ కోసమని ఎంపీ రఘునందన్ రావు విమర్శలు చేశారు. ఫామ్‌హౌస్ కేసులో పాలేవో.. నీళ్లేవో తేలాలంటే సీసీ ఫుటేజ్ బయట పెట్టాల్సిందేనని అన్నారు. తెలంగాణలో ఆడవాళ్లు తాగుతారని కోరుట్ల ఎమ్మెల్యే అంటున్నారని.. తెలంగాణలో ఎక్కడైనా ఆడవాళ్లు తాగుతారా అని నిలదీశారు. దీపావళికి బజార్లలో బాంబులు పేలాయి కానీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పిన కుక్క తోక పటాకులు కూడా పేలలేదని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.



## శాంతి భద్రతలను పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలి

- **పీస్ కమిటీ సభ్యులకు నగర పోలీసుల సూచన**

**హైదరాబాద్,నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాంతి భద్రతలను పరిరక్షించడానికి, స్థానిక పోలీసులకు సహకరించాలని పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. హైదరాబాద్ ఖ్యాతిని కాపాడేందుకు పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. పీస్ వెల్ఫేర్ కమిటీలో యువతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరంలో శాంతిని నెలకొల్పటంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కీలక రోల్ పోషిస్తున్నారని ఆనంద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగరంలోని అన్ని జోన్‌ల నుంచి వచ్చిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీవీ ఆనంద్ చర్చించారు. ఇటీవల నగరంలో జరిగిన సున్నిత, మతపరమైన సమస్యలపై పరస్పరంగా చర్చించడానికి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. హైదరాబాద్ సిటీ పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే పండుగలను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని కోరారు. సమాజంలోని సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలించడానికి, ప్రజల్లో సామరస్య భావం, ఐక్యత నెలకొల్పే విధంగా కమ్యూనిటీ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తామని కమిటీ ప్రతిజ్ఞ చేసింది. పీస్ వెల్ఫేర్ కమిటీ, పోలీసుల మధ్య సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు, ఏదైనా శాంతి భద్రతల సమస్య వచ్చినప్పుడు ఈ పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల ద్వారా సమస్యను సులువుగా పరిష్కరించవచ్చని తెలిపారు. వివిధ మత సమూహాల మధ్య అవగాహన, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే శాంతిని నెలకొల్పటానికి నివారణ చర్యలో భాగంగా పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సమాజంలో ఉద్రిక్తతలను పెంచే తప్పుడు సమాచారం, పుకార్లతో జరిగే ప్రభావాలపై అవగాహన పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మధ్య నగరంలో కొంతమంది వ్యక్తుల చెడు చేష్టలతో కలిగిన దుష్పరిణామాల పై, పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అందరు కలిసి ఏకగ్రీవంగా ఖండించారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పీ. విశ్వ ప్రసాద్, ట్రాఫిక్, హైదరాబాద్ సిటీఎస్. చైతన్య కుమార్, డీసీపీ, స్పెషల్ బ్రాంచ్ హైదరాబాద్ సిటీ, కమిటీ వైస్ చైర్మన్ స్నేహ మెహ్రా, డీసీపీ సౌత్ జోన్, హైదరాబాద్ సిటీ, కమిటీ కోఆర్డినేటర్ హైదరాబాద్ సిటీ డీసీపీలు, కిషన్ శర్మ, సెంట్రల్ పీస్, వెల్ఫేర్ కమిటీ జనరల్ సెక్రటరీ, హాఫీజ్ ముజాఫర్ హుస్సేన్, ఇతర ఆఫీస్ బేరర్లు, సుమారు 350 శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**• ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి • దేశంలో తొలి సారి సమగ్ర కుల సర్వే జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు**

**• 6 తేది నుంచి కుల గణన • రాష్ట్రంలో సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలి**





**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతోందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. ఓ వైపు బీఆర్ ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే, మరో వైపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబర్ లో రూ. 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరారు. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు. కడియం శ్రీహరి మర్క్ కనిపించే విధంగా నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాన్నన్నారు. ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా కూడా కుల గణన జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గానికి న్యాయం జరగాలనే అలోచనతో కుల గణన చేయాలని చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరగబోతుందని పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాది ఇలా అనేక రంగాల పై సర్వే జరుగుతుందని తెలియజేశారు. ఈ సర్వే ప్రతి ఒక్కరికి ఉపయోగ పడుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వర్గాలకు చెందాలనే అంశాలు సర్వే ప్రకారం నిర్ధారణ చేయబడుతుందని తెలిపారు. ఈ సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదకుమార్, డిసిఓ, ఎంపీడీవో, తహసిల్దార్, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీసీ కమిషన్ బృందం రాక

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర బీసీ కమిషన్ బృందం రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణకు చేపట్టిన పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి దామాషా ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ కోసం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి వస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కుల సంఘాల ప్రతినిధుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వరంగల్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. బీసీ కమిషన్ బృందం రాకకు సంబంధించిఏర్పాట్లనుపూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## తండ్రి జ్ఞాపకార్థం వీల్ చైర్ బహూకరణ

**- కుమారులను అభినందించిన గ్రామస్తులు**



**పినపాక, నవంబర్ 01(పిసిడబ్లూ న్యూస్):** తమ తండ్రి కీ.శే గాండ్ల ప్రేమ్ చంద్ జ్ఞాపకార్థం వారి కుమారులైన గాండ్ల వినోద్ కుమార్.విజయ్ కుమార్ లు హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ రంగంలో స్థిరపడినారు.వారి తండ్రి జ్ఞాపకార్థంగా తమ స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వీల్ చైర్ లేక పోవడంతో పలువురు రోగులు ఇబ్బంది పడటాన్ని గమనించిన వారు రోగుల సౌకర్యార్థం వీల్ చైర్ ను ఉచితంగా బహూకరించారు. దాంతో వారి కుమారులైన గాండ్ల వినోద్ కుమార్.విజయ్ కుమార్ లను పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గాండ్ల అప్పారావు.గాండ్ల ముత్తయ్య.సుతారపు పున్నయ్య అరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్యుమరేటర్లను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని చైతన్యపురి కాలనీ, హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే కొనసాగుతున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించిన వివరాలను అధికారులతో పాటు ఎన్యుమరేటర్లను కలెక్టర్ అడిగి



తెలుసుకున్నారు. సర్వే ఏ విధంగా చేపడుతున్నారని అధికారులను ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే అనంతరం ఇంటికి అతికిస్తున్న స్టిక్కర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి ఇంటిని సర్వే చేయాలని అధికారులను ఎన్యుమారేటర్లను ఆదేశించారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ప్రకారం సర్వే నిర్వహించాలన్నారు. మాస్టర్ మ్యాపు ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి ఇంటికి సంబంధించిన అన్ని వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఎన్నెన్ని ఇండ్లు ఉన్నాయో సరిగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వేలో అన్ని వివరాలను కూడా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్ బావ్ సింగ్, హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్, ఇతర అధికారులతో పాటు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

**- నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట ప్రతినిధి,నవంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తన హన్మకొండలోని స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొని టపకాయలు కాల్చి దీపావళి వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో,అష్టశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఒక ప్రకటలో తెలిపారు.

# రైతు పక్షపాతి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**• సన్న వడ్లకు ఎమ్మెస్పీతో పాటు రూ. 500 బోనస్ • రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**• వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**







**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రకటించి, రైతు ప్రభుత్వంగా నిలిచిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే 18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు, మరో 3,4 నెలలలో మరో 12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ అన్నారు. అర్హులైన రైతులందరికి రుణ జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు.. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలు మరియు పాక్స్ వార్ల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. హలో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి, పాక్స్ చైర్మన్ వనం రెడ్డి, సొసైటీ డైరెక్టర్స్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు నీలం రజినీ, మండల కిసాన్ అధ్యక్షుడు నీలం వేణు, డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శివరాజ్ డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై ఆదనపు కలెక్టర్ ఆరా

**రామడుగు,నవంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెధిర గ్రామంలో శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ఆకస్మికంగా పర్యటించారు. గ్రా మంలో తాసిల్దార్ వెంకటలక్ష్మి రెవెన్యూ సిబ్బందితో కలిసి సమ గ్ర కుటుంబ సభ్యుల ఇంటి నెంబర్ల జారీ ప్రక్రియలో గ్రామ ంలోపర్యటించారు. వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తాసిల్దార్ వెంకటలక్ష్మి ఆదేశించారు. గ్రామ కార్యదర్శి మల్లికార్జున్ కారోబార్ అశోక్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర బీసీ కమిషన్‌కు బిఆర్ఎస్ పార్టీ నాయకుల వినతి





**కరీంనగర్, నవంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ పాల్గొన్నారు. బీసీ కమీషన్ పబ్లిక్ హియరింగ్ పై తమ అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.**బీసీ కమీషన్ పబ్లిక్ హియరింగ్ పై అభిప్రాయం:**మేము ప్రస్తుత పద్ధతులను చట్ట ప్రకారం చెల్లుబాటు కానివిగా భావిస్తున్నాం. కులగణనలో శాస్త్రీయత ఉండి, బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక డెడికేటెడ్ బీసీ కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.**ప్రస్తుత ప్రభుత్వ వైఖరి:**రాష్ట్ర ప్రభుత్వం (42%) రిజర్వేషన్ల హామీతో బలహీన వర్గాలను మోసం చేస్తోంది. కోర్టుల నిర్ణయాలకు విరుద్ధంగా ఉంది **బీసీల సంక్షేమానికి గతంలో బీఆర్ఎస్ కట్టుబాటు:** బీఆర్ఎస్ ప్రభుత్వం బలహీన వర్గాల కోసం బీసీ గురుకులాలు, బీసీ బంధు వంటి పథకాల ద్వారా అండగా ఉంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ కమిషన్ పై నమ్మకం లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కరి కూడా హాజరుకాలేదు ఇది వారి వైఖరి.

## ఖాన్ పురలో గార్వి షరీఫ్ కార్యక్రమానికి హాజరైన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి...



**కరీంనగర్, నవంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ఖాన్ పుర (4)నాలుగవ డివిజన్లో గ్యార్వి షరీఫ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నేతల ఆహ్వానం మేరకు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పండుగలు మానవ జీవితంలో ఆధ్యాత్మికత వెలివిరుస్తుందని, సుఖ సంతోషాలను పంచుతాయని, మానవీయ సంబంధాలను మెరుగు పరుస్తాయని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి చెప్పారు. అందరినీ ఆత్మీయంగా కరచాలనం చేసి పండుగ సంతోషాన్ని వెలిబుచ్చారు ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో షాహిన్షా, మెహరాజ్, అష్రఫ్, మాసూమ్ ఖాన్, మత గురువులు వార్డ్ పెద్దలు పాల్గొన్నారు.

## వృద్ధుడి ఆత్మహత్య

**రామడుగు, నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం రంగసాయిపల్లి గ్రామానికి చెందిన పెద్ది గారి ఎల్లయ్య 85 అనే వృద్ధుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యచేసుకున్నట్లు ఎస్సై వి శేఖర్ తెలిపారు.గురువారం మృతుడు టీవీఎస్ బండి పై బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం వరకు రాకపోవడంతో రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు పోలీసులకు సమాచారం అందించి వెతుకుతుండగా లక్ష్మీపూర్ గాయత్రి కెనాల్ వద్ద టీవీఎస్ బండి చెప్పులుకెనాల్ వద్ద లభించాయి.దీంతో పోలీసులు గజ ఈతగాలను తెప్పించి కెనాల్ లో వెతకగా ఎల్లయ్య మృతదేహం లభించింది.మృతుడి కుమారుడు బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి శేఖర్ తెలిపారు.



## బీసీ కమిషన్ చైర్ పర్సన్‌కు సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సన్మానం





**కరీంనగర్, నవంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లను దామాషాగా ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణ కోసం కరీంనగర్ జిల్లాకు మొట్టమొదటి సారిగా విచ్చేసిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్ పర్సన్ గోపిశెట్టి నిరంజన్ కి కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. కమిషన్ సభ్యులను సైతం ఘనంగా సన్మానించారు రాష్ట్ర ప్రభుత్వం గత (20) సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణలో స్థానిక సంస్థలకు కల్పించాల్సిన రిజర్వేషన్లను ఖరారు చేసే అంశంపై జిల్లాల వారీగా బహిరంగ విచారణ చేపట్టడం హర్షనీయమన్నారు. ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించాల్సినటువంటి అంశాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబుకి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిపో మేనేజర్

- ఉద్యోగంతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమే
- వేగం కన్నా ప్రాణం మిన్న
- మెడికల్ క్యాంపును విజయవంతం చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన వైద్యులు





**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని టీజీఎస్ఆర్టిసి బస్సు డిపోలో విధులు నిర్వహించే ఉద్యోగస్తులు భార్యాభర్తలకు ఒకరోజు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపో మేనేజర్ పద్మావతి గ్రాండ్ హెల్త్ చాలెంజ్ వైద్యులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిపో మేనేజర్ ప్రసంగిస్తూ వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు అలనాటి పెద్దలు. ఉద్యోగం తో పాటు ఆరోగ్యం కాపాడుకోవాలి అంటున్నారు వైద్యులు ఇప్పుడు. తొర్రూర్ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు కండక్టర్లు వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు అలాగే వారి భర్తలు వారి భార్యలు వారికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించడం ముఖ్యమే అని అన్నారు. ఆర్టీసీలో విధులు నిర్వహించే డ్రైవర్లు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునేందుకే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నెలకొల్పబడిందని అన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమానికి అందరూ హాజరై అయినందుకు వారికి డి ఎం కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ వైద్యులకు సహకరించినందుకు ఆర్టీసీ డిపోలో కార్యక్రమాన్ని విజయం అంతం చేసినందుకు వైద్యుల వారికి అభినందనలు తెలిపారు. డిపోలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఆరోగ్య విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న డిపో మేనేజర్ పద్మావతికి డ్రైవర్, కండక్టర్లు ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమలో ఎమ్ ఎఫ్ విజయ్ కుమార్, ఏ ఎమ్ ఎఫ్ సమద్, ఎస్ టి ఐ రజిత, ఎల్ హెచ్ గోపాలరెడ్డి హెల్త్ వాలంటీర్లు ఎం, సతీష్, ఉమా, ఏ డి సి లు, మెకానిక్ లు, శ్రామిక్ లు, గ్యారేజీలో పని చేసే శ్రమ జీవులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ బృందానికి ఘన స్వాగతం పలికిన అధికారులు



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై శనివారం ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా బీసీ కమిషన్ బృందం హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు శుక్రవారం రాత్రి 8.30 గంటలకు చేరుకుంది. హరిత కాకతీయ హెూటల్ వద్ద రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి లకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి రామ్ రెడ్డి, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ మొక్కలు అందించి స్వాగతం పలికారు. బీసీ కమిషన్ బృందం శనివారం ఉదయం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నుంచి హనుమకొండ కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరిస్తుందని అధికారులు తెలిపారు.



## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఎంజెపి మందమర్రి విద్యార్థిని మాసు అక్షర...



**మంచిర్యాల జిల్లా, నవంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీకి చెందిన మాసు సంతోష్ కుమార్ సావిత్రి కూతురు మాసు అక్షర చదువుతోపాటు ఆటల్లో రాణిస్తుంది. జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపిక కావడం జరిగింది.02-11-2024 నుండి 04-11-2024 జరిగే ఈ పోటీల్లో అక్షర పాల్గొననుందని ఎం జె పి మందమరి ప్రిన్సిపల్ మంజుల (PD) విశాల (PET) స్వరూప తెలిపారు. ఉపాధ్యాయ బృందం మరియు తోటి విద్యార్థులు అక్షరను అభినందించారు.

## మెస్ చార్జీల పెంపుతో 8.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి...

- ఉత్తర్వులు జారీపై ఎమ్మెల్యే కవ్వంపల్లి హర్షం



**మానకొండూరు, నవంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు చెందిన 8.50 లక్షల మంది విద్యార్థినీవిద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. విద్యార్థులకు సంబంధించిన మెస్ చార్జీలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన హర్షం ప్రకటిస్తూ ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన జారీ చేశారు. మెస్,కాస్మోటిక్ చార్జీల పెంపుతో చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మూడు నుంచి ఎడవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మెస్ చార్జీలు రూ(950) నుంచి రూ(1330)కు పెరిగాయని,ఎనిమిది నుంచి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ(1100) నుంచి రూ(1540)కు,ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ(1500) నుంచి రూ(2100)కు పెరిగాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. కాస్మోటిక్ చార్జీల విషయానికి వస్తే మూడు నుంచి ఎడవ తరగతి విద్యార్థినులకు రూ(55) నుంచి (175) రూపాయల వరకు,ఎనిమిది నుంచి పదవ తరగతి విద్యార్థినులకు రూ(75) నుంచి రూ(275)కు పెరిగాయని, అలాగే మూడవ, నుంచి ఎడవ తరగతి విద్యార్థులకు రూ(62) నుంచి (150)కు, ఎనిమిది నుంచి పదవ వ తరగతి విద్యార్థులకు రూ(62) నుంచి (200) రూపాయలు పెంచడం జరిగిందని ఆయన వివరించారు. గత బీఆర్ఎస్ పాలనలో, ముఖ్యంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్ల విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచకపోగా, సకాలంలోనైనా బోధన రుసుములు, ఉపకార వేతనాలు అందించలేదని కవ్వంపల్లి ఆరోపించారు. భవిష్యత్తుపై విద్యార్థులకు, యువతకు ఆశలు కల్పిస్తూ కేసీఆర్ ప్రకటించిన బంగారు తెలంగాణ భ్రమల తెలంగాణగా మారిపోయిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ బాధ్యతారాహిత్య వైఖరితో విద్యారంగం మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేతకు గురైందని ఆయన విమర్శించారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగానికి సంబంధిన పథకాలు, హామీలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడానికి అడుగులు వేస్తున్నారని, అందులో భాగంగానే పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యర్థాలకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమం, రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ తో సహా మంత్రివర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక

- మారబోయిన రాములు యాదవ్
- నియామక పత్రాన్ని ఇస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట ప్రతినిధి, నవంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మారబోయిన రాములు యాదవ్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, రాములు యాదవ్ ను ప్రకటిస్తు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులగణన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమే బీసీ కుల గణన రిజర్వేషన్ల పెంపు కోసం జీవో నెంబర్ 18 ని సాధించడం అభినందనీయమని అన్నారు. ఇప్పటికైనా బీసీ కులగణనలో భాగంగా వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని బీసీ నాయకులు పార్టీలకతీతంగా మన హక్కులను సాధించు కోవడానికి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ కులాలను ఏకం చేస్తున్న బీసీ ల రథసారధి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట కలిసి నడవడానికి ముందుకు రావాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మారబోయిన రాములు మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన వారిని ఒక్క తాటి పైకి తీసుకురావాలని అహర్నిశలు కృషి చేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి బీసీ ఉద్యమంలో జిల్లా వ్యాప్తంగా బీసీ ల బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ నా ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్ అడ్వకేట్, నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి కోడి అశోక్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శివరాత్రి ఎల్లస్వామి, ఓర్సు శేఖర్ లు పాల్గొన్నారు.

# 4న హసన్‌పర్తి కెఎల్‌ఎన్ ఫంక్షన్ హాల్‌లో జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి

**హసన్ పర్తి, నవంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని ఎర్రగట్టు దేవస్థానం కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి జిల్లా నాయకులు మేకల రమేష్ మాదిగ అధ్యక్షతన మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ ఏమ్మెస్పీ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి భారతదేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిల ధర్మాసనం తో కూడిన చంద్రచూడ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడడం జరిగింది ఆగస్టు 1వ తేదీన వచ్చిన జడ్జిమెంట్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో నేనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇచ్చారు కానీ కమిటీల పేరా కాలయాపనతో వర్గీకరణ అమలు చేయకుండానే మొన్నటికి మొన్న డీఎస్సీ నియామకాల ఉత్తరువులను ఇవ్వడం జరిగింది అంటే రేవంత్ రెడ్డి మాల సామాజిక వర్గానికి తలవంచి మనం కష్టపడితే తెచ్చుకున్న సుప్రీంకోర్టు ధర్మసనాన్ని పక్కనపెట్టి అమలు చేయకుండా జాప్యం



చేయడం వలన జిల్లాలోని మాదిగ, మాదిగ ఉప కులాలు మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈనెల 4వ తేదీన జరగబోవు మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి జిల్లాలోని అన్ని పార్టీల మాదిగ రాజకీయ నాయకులు మరియు మేధావులు డాక్టర్స్, లాయర్స్, నిరుద్యోగులు, కవులు, కళాకారులు, అధిక సంఖ్యలో పాల్గొని వర్గీకరణ అమలు చేయించడంలో మాదిగలంత మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశం లో బిజెపి పార్టీ జిల్లా నాయకులు తాళ్ల రమేష్ మాదిగ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ యుగంధర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జన్ను రవీందర్ మాదిగ, కాంట్రాక్టర్ బొక్క కుమార్ మాదిగ , ఏమ్మెస్పి జాతీయ నాయకులు ఆరెపెల్లి పవన్ మాదిగ , టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల సంఘాల విక్టర్ బాబు మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ, కారోబార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాతర సదానందం మాదిగ, మాజీ సర్పంచ్ ఆకారపు లింగస్వామి మాదిగ, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొక్క సాంబ రాజు మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు నమిండ్ల సూర్యం మాదిగ, దేవన్నపేట ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నందిపాక అరవింద్ మాదిగ, అనంతసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామంచ ఐలయ్య మాదిగ, నాగారం గ్రామ నాయకులు మేకల రమేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుల్ల జార్జి మాదిగ, టిఆర్ఎస్ నాయకులు గిన్నారపు రవీందర్ మాదిగ, ముచ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టెడ భరత్ మాదిగ, ఏమ్మెస్పి నాయకులు మంద వీరస్వామి మాదిగ, ఇమ్మడి ఎల్ల స్వామి మాదిగ, జన్ను కిషన్ మాదిగ పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన రైతు సేవా సహకార సంఘం వారి ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీనేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు,ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఎమ్మెల్యే వెంటబ్లాక్ కాంగ్రెస్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, సీనియర్ నాయకులు వెంగళ్ రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ మధు, క్రాంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దీపావళి ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి

- చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** చీకట్లను ప్రాల దోలి, దివ్య కాంతులు విరబూయడమే దీపావళి అని, ఈ దీపావళి ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం బాల సముద్రం,




మల్లికాంబ మనో వికాస కేంద్రంలో మానసిక దివ్యంగా చిన్నారులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దీపావళి వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులతో కలసి క్రాకర్స్ కాలుస్తూ వారికి జాగ్రత్తలు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. చిన్నారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీగా ఎంత బిజీగా ఉన్నపటికీ ప్రతి పండగను చిన్నారులతో కలసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి అన్నారు. ఈ దీపావళి చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎంపీ ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, వారితో సరదాగా ముచ్చటించారు. అనంతరం చిన్నారులకు ఎంపీ స్వయంగా స్వీట్స్ తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవి, మల్లికాంబ మనోవికాస కేంద్ర ఫౌండర్ రామలీల, కళ్యాణ్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

**- కెసిఆర్ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపలేదు - మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళల శాతం పెంచాలి: పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ - బీసీలకు ఆర్థిక మూలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి**



**కరీంనగర్ టౌన్, నవంబర్ 01(పిసి డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జిల్లా పర్యటనలు చేపడుతున్న బీసీ కమిషన్ సభ్యులు నేడు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం బీసీలకు జరుగుతున్న అన్యాయం సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పలు సూచనలు అభిప్రాయాలు ప్రతిపాదనలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన రాష్ట్ర బడ్జెట్లో వాటా కేటాయించాలని అదేవిధంగా రాజకీయంగా ఖచ్చితమైనటువంటి జనాభాని దృష్టిలో పెట్టుకొని రాజకీయ రిజర్వేషన్స్ తప్పకుండా అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్లతో పాటు అందులో కూడా బీసీ మహిళా రిజర్వేషన్లను ఎక్కువ శాతం పెంచాలి. బిసి కార్పొరేషన్ లోన్స్ లో ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. విద్య ఉద్యోగ అవకాశాల్లో బీసీలు ఎంతమందో అంతమందికి సరైన రిజర్వేషన్ చోటు కల్పించాలి. గ్రామస్థాయి వార్డు మెంబర్ నుండి అసెంబ్లీ స్థాయి వరకు ఖచ్చితమైన రిజర్వేషన్ అమలు చేయాలి. బీసీ కులాల్లో ఉన్నటువంటి నిరుపేద కులాలు కొన్ని ఉన్నప్పటికీ వాటికి ప్రత్యేకంగా అభివృద్ధి నిధులను బడ్జెట్లో కేటాయించాలి. బీసీ కులాలకు వృత్తిపరమైనటువంటి ఆర్థిక మూలాలను మండల స్థాయి నిధిని ఏర్పాటు చేసి మండల స్థాయిలో బీసీ కమిటీని జిల్లా స్థాయిలో జిల్లా కమిటీని ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఏర్పాటుచేసి ఆర్థిక మూలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరినారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు మునిగంటి అనిల్, కాంగ్రెస్ నాయకులు మల్యాల సుజిత్ కుమార్, పొన్నం శ్రీనివాస్, నందగిరి రవీంద్ర చారి, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, మాచర్ల అంజయ్య, తదితరులు ఉన్నారు.

## బీర్కూర్ గ్రామంలో జోరుగా పేకాట

**బీర్కూర్, నవంబర్ 1(పీసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో జోరుగా పేకాట. గ్రామస్తులు తెలిపిన ప్రకారం గుట్టు చప్పుడు కాకుండా గత కొంత కాలంగా జోరుగా పేకాట నడుస్తుందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. కష్టపడకుండానే సులువుగా డబ్బులు సంపాదించేందుకు అత్యాశతో కొంతమంది జేబులు గుల్ల చేసుకుంటున్నారు.గ్రామాలలో పేకాట యాతెచ్చగా నడుస్తుంది.వీరు చట్ట విరుద్ధ కార్యక్రమాలు పాల్పడుతున్నారు. కొంతమంది బీర్కూర్ గ్రామంలో జూదం నిర్వహించి యువకుల జీవితాన్ని నాశనం చేస్తున్నారు. పేకాటకు బానిసై ప్రతిరోజు ఇంటిలో భార్య భర్తల గొడవలు పెట్టుకుంటూ తమ సంసార జీవితం నాశనం చేసుకుంటున్నారు. ఇలాగే నిన్న నసురుల్లాబాధ్ మండలం నెమ్లి గ్రామానికి చెందిన వ్యక్తి పేకాటకు డబ్బులు ఇవ్వలేదని తన సొంత తండ్రిని చంపిన వైనం వెలుగులోకి వచ్చింది. పేకాట ఆడించేవారు వివిధ పేకాట స్థావరాలను ఎంచుకొని కొంతమంది కేటుగాళ్లు పేకాటలను అడ్డగా నిర్వహించి యువకులను టార్గెట్గా చేస్తున్నారు.యువకులు జూదానికి బానిసై వృత్తిగా చేసుకొని తమకున్న భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మండల స్థాయిలో వివిధ ప్రదేశాలను ఎంచుకొని పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారు పేకాట రాయుళ్లు. పేకాట పై ఆసక్తి ఉన్న వారిని గుర్తించి లక్షల్లో దండుకుంటున్నారు. ఇప్పటికైనా వీరిపై పోలీస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



# విప్లవోద్యమ అమరవీరులకు ఘన నివాళి

● నేటి నుండి 9 వరకు అమరుల సంతాప సభలు

● సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**బయ్యారం, నవంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో నేటి నుండి 9 వరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభలు ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా శుక్రవారం కామ్రేడ్ దొరన్న సంస్మరణసభ నిర్వహించడం జరిగిందని, ముందుగా దొరన్న స్మారక భవన్ పై కామ్రేడ్ దొరన్న కుమార్తెలైన కళావతి, లైలా జండా ఆవిష్కరించగా కాచనపల్లి స్తూపం పై సీనియర్ నాయకులు రామగిరి బిక్షం, తుడుం రామయ్య స్తూపం పై తుడుం వీరభద్రం,అమరులు కామ్రేడ్స్ కొడుకుగంటి యాకన్న,అంగోత్ ఈరియ, అంగోత్ బాల్యా ల స్మారక స్తూపం పై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ నాయకులు రామచంద్రుల మురళి జెండా ఆవిష్కరించగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం తన అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య మాట్లాడుతూ సిపిఐ,సిపిఎం రెవిజినిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ విప్లవ కారుల నాయకత్వంలో 1969 లో సిపిఐ (ఎంఎల్) పార్టీగా ఆవిర్భవించి చంద్ర పుల్లారెడ్డి,తరిమెల నాగిరెడ్డి, సత్యనారాయణ సింగ్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య,పోట్ల రామ నరసయ్య,నీలం రామచంద్రయ్య, మాదాల నారాయణస్వామి,రవన్న, బాటన్న,దొరన్న,పైలా వాసుదేవరావు తదితరుల నాయకత్వంలో దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథ మార్గమే ఈ దేశంలో దోపిడీ,పీడన అణిచివేత,అసమానతలు లేని నవసమాజ నిర్మాణానికి సరైన మార్గమని చాటి చెప్పి ప్రతిఘటన పోరాట పంథ చేపట్టి గోదావరి లోయ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాల్ని నిర్మించి జాగిరి దారి,జమీందారీ,పటేల్, పట్వారి,భూస్వాముల, పెత్తందారుల, దోపిడి, దౌర్జన్యాలను అరికట్టి లక్షలాది ఎకరాల భూములను భూమి లేని పేదలకు పంచి పెట్టారని, నేడు దేశంలో హిందుత్వ, మతోన్మాదం ఆదివాసీల పైన దళిత,మైనార్టీ ప్రజల పైన దాడులు, దౌర్జన్యాలు కొనసాగిస్తూ అది వాసి ప్రాంతాల్లో ఉన్న సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళగొట్టడానికి మారణ హోమాన్ని సృష్టిస్తున్న ఇలాంటి స్థితిలో విప్లవకారులు ఐక్యంగా సమరశీల ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాంటి పోరాటాలు నిర్వహించినప్పుడు మాత్రమే విప్లవోద్యమ అమరవీరులకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. ఈ ప్రారంభ సంతాప సభల లో ఆ పార్టీ నాయకత్వం వెంకన్న, రమేష్, సత్యం,సోమక్క, పద్మక్క,నాగేశ్వరరావు, ఐలయ్య,మురళి, శేషు,తిరుమలేష్, తదితరులు ఉన్నారు.

# మైనార్టీ జిల్లా చైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీకు సంబంధించిన సమస్యలపైన సమర్పించిన వినతి



**కరీంనగర్ టౌన్, నవంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల సామాజిక ఆర్థిక విద్య రాజకీయ కోణాలకు అధ్యాయనం మరియు సమస్యల పరిష్కారం కోసం వారి యొక్క స్థితులను పరిశీలించడానికి వివిధ రాజకీయ పార్టీల నుండి కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తల నుండి వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం ద్వారా మైనార్టీ జిల్లా చైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కు సంబంధించిన సమస్యల పైన విన్నపము సమర్పించడం జరిగింది. ఈ విన్నపంలో ముస్లిం మైనార్టీల యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని అదేవిధంగా ప్రభుత్వం నుండి జారీ చేయబడుతున్న వివిధ సంక్షేమ పథకాలలో మరియు ప్రభుత్వ అన్ని విభాగాలలో బీసీఈ సంబంధించిన 4% శాతం ప్రాతినిత్యాన్ని అమలు చేయాలని, అదేవిధంగా ముస్లిం మైనార్టీల పైన వ్యక్తిగతంగా గుంపులు గుంపులుగా చేరి జరుగుతున్న దాడులను పరిగణలోకి తీసుకొని ముస్లిం మైనార్టీల రక్షణ కొరకు ముస్లిం అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ ఇప్పటివరకు అన్యక్రాంతానికి గురైన ఆస్తులను తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేసుకొని వక్ఫ్ బోర్డ్ కు అప్పగించాలని కోరడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సమద్ నవాబ్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ కలీమ్, జిల్లా అధికారిక ప్రతినిధి ముహమ్మద్ అబ్దుల్ జమీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిహాల్ అహ్మద్, మహమ్మద్ హనీఫ్, మహమ్మద్ ఫెరోస్ పాల్గొన్నారు.

# ఇల్లందులో ప్రారంభమైన అమరుల సంతాప వారోత్సవాలు

● ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

● సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (న్యూడెమోక్రసీ)




**ఇల్లందు, నవంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):**భారత విప్లవోద్యమంలో భూమి,భుక్తి,విముక్తికై ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాల వెలుగులో ప్రయాణించాలని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. ఇల్లందు పట్టణంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ లో పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ లో అమరుడైన పగడాల వెంకన్న స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షత వహించగాఅమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన 50 ఏళ్ల కాలంలో సొంత జీవితాలను వదిలి పెట్టి కష్టాలు,కన్నీళ్లు భరిస్తూ జైలు,నిర్బంధాలను ఎదుర్కొని పీడిత ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన విప్లవ కారులను దొరలు, భూస్వాములు, గుండాలు హతమార్చారని అంతే కాకుండా పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వందలాది మంది విప్లవ కారులను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రాజకీయాల ఆధీనంలో ఆయుధాలను ఎత్తి పెట్టి ఆత్మరక్షణ పోరాటం కొనసాగించిన ఇల్లందు నియోజక వర్గ కేంద్రం తో పాటు గార్ల, బయ్యారం, ఇతర మండలాలకు సంబంధించిన పలువురు నాయకులలో కాచినపల్లి అమరవీరులు నంబూరి సీతారామయ్య, ముస్మీ అమరవీరులు, గౌందిగూడెంలో బత్తుల వెంకటేశ్వరరావు, చీకటి గండ్ల అడవిలో నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్,ప్రసాద్, దొరన్న, లడాయి గడ్డలో ఎల్లన్న, రోళ్లగడ్డలో లింగన్న,మురళి, బక్క చింతలపల్లి లో గణేష్, వీసం బాటన్న, రాయల చంద్రశేఖర్, గుండాల చేతిలో బొర్ర వీరాస్వామి,పాపన్న, ధనుంజయ,తుమ్మలపల్లి హనుమంతరావు, గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, బిక్కు మియా, చంద మంగయ్య,సింగ్ సత్యనారాయణ, బండారి శ్రీను ,ఎర్రమళ్ళ ఎర్రయ్య, తుడుం రామయ్య, ముక్తి బిక్షం,బాబు,సజ్జ వీర బ్రహ్మం పొదెం నరసయ్య, పులుసు వెంకన్న,అసువులు బసారని తెలిపారు. ఆదివాసీ దళిత పీడిత వర్గాలను చైతన్యం చేసేందుకు కళారంగానికి అంకితమై తమ రక్తాన్ని రంగరించి కళా నైపుణ్యంతో అక్షర యుద్ధాన్ని చేసిన ఏనుగుల వెంకన్న,కాంపాటి చంద్రం, కోడి శ్రీరాములు స్ఫూర్తితో కళాకారులు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ ఉద్యమంలో అనారోగ్యంతో గండి యాదన్న, పోట్ల కృష్ణమూర్తి,ముక్తార్ పాష,చింతా పంతులు, పాయం లక్ష్మయ్య,జలీల్, ఈసం భద్రన్న,చీమల నర్సయ్య, బొర్ర ముత్తయ్య, ఎల్ విశ్వనాథం,ఏనుగుల రాంబాబు,జడ మల్లయ్య, కోండ్రు భద్రయ్య, సంతోష్ (మొడి తోగు),చంద్రక్క, వర్స సూరన్న, పెద్ద బోయిన వెంకన్న,కొండ కాశీం లాంటి అనేకమంది విప్లవకా రులు విప్లవాన్ని ఆకాంక్షించి విప్లవ బాటలో ప్రయాణించి అమర త్వం పొందారని తెలిపారు. విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీ రుల ఆశయాల బాటలో ప్రయాణించి ముందుకు సాగాల ని వారు పిలుపునిచ్చారు. టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష, కార్య దర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ పట్టణ నాయకులు శేషయ్య,పిల్లి మల్లేష్, కొత్తపల్లి రఘు, వేముల గురునాథం, కూనూరి వీరన్న, ఎస్ డి రంజాన్, హమాలీ అధ్యక్షులు ఎలేందర్, భాజ్య, శీను, బెండపూడి రామారావు, సంపత్ మహేష్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో విషాదం.. గోదావరి నదిలో ఇద్దరు యువకులు గల్లంతు

**మంచిర్యాల : నవంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గోదావరిలో స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులుగల్లంతయ్యారు. ఈ విషాదకర సంఘటన చెన్నూరులోని సుందరశాల వద్ద చోటు చేసుకుంది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రారంభమైన కందికొండ లక్ష్మీనరసింహ స్వామి జాతర ఏర్పాట్లు

● ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో...



**మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 1 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రతి సంవత్సరం కార్తీకమాస పర్వదినాలలో భాగంగా కందికొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జాతర మరియు మహా ద్వీప ప్రజ్వలన కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా,కురవి మండలం, కందికొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, (వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కురవి మండలం కందికొండ గ్రామంలో జరుగు జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సౌకర్య వంతంగా జాతర నిర్వహించేందుకు, పంచాయతీ రాజ్, వైద్య, ఆరోగ్య శాఖ,రెవెన్యూ, తదితర అన్ని విభాగాల సిబ్బంది సమైక్యంగా పని చేయాలని సూచించారు. వచ్చే భక్తులకు ఏలాంటి అవసరం కలిగిన సహించేది లేదని ఎప్పటికప్పుడు ప్రతి అధికారి స్వీయ పర్యవేక్షణ చేయాలని సూచించారు. కొండ మార్గంలో ఆలయంకు చేరేవరకు ఉన్న ఇబ్బందులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ జాతర రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పాల్గొంటారని జాతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట కురవి మండల తహసిల్దార్ సునీల్ రెడ్డి, అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

# సయ్యద్, పఠాన్, మొగల్, శాఫాయి తెగలను సైతం బిసిఈలో కలపండి

● బీసీబికి చెందిన వారిని బీసీఈలో సర్టిఫికెట్లు పొందకుండా చర్యలు చేపట్టండి ● ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్‌కు వినతిపత్రం ● సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈసమస్యలను పరిష్కరిస్తామని హామీ

**కరీంనగర్, నవంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి అనే ముస్లిం తెగలను ఏప్రాతిపదికన 4శాతం రిజర్వేషన్ల నుంచి తొలగించారో స్పష్టం చేయాలని, ఎలాంటి కారణం లేకుండా కేవలం ఒకే ఒక్క షేక్ తెగతో పాటు కొన్ని ముస్లిం తెగలను మాత్రమే అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ముస్లింలను సంతృప్తి పరచడానికి 10శాతం అని చెప్పి, 4శాతమే రిజర్వేషన్లు కల్పించి, పైన తెలిపిన నాలుగు మెజారిటీ తెగలను 4శాతం బీసీఈ రిజర్వేషన్ల కల్పన నుంచి పక్కన పెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. ఏఐఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆపార్టీ కార్పొరేటర్లు నాయకులు బీసీ కమిషన్ చైర్ పర్సన్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పనపై నిర్వహించిన బీసీ కమిషన్ బహిరంగ విచారణకు హాజరై ముస్లింల ఆవేదనను వినిపించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల తరహాలో బీసీబి నీ మినహాయించి ముస్లింలందర్నీ బీసీఈలో కలపాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా కేవలం ఒకే ఒక్క షేక్ తెగకు సంబంధించిన వారితో పాటు కొన్ని సంచార జాతుల వారికి ఈ బీసీ రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ముస్లింలలో సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి తెగలకు సంబంధించిన వారు మెజార్టీగా పేదరికంలో దారిద్ర రేఖకు దిగువన ఉండి దుర్భర జీవితం గడుపుతున్నారని, ఈ నాలుగు తెగలలో పేదలుగా ఉన్న వారిని గుర్తించి బీసీలు రిజర్వేషన్లు కల్పించాలని, చాలావరకు ఈ నాలుగు తెగలకు సంబంధించిన వారు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. బీసీబి ముస్లిం తెగ వారిని బీసీఈ లో సర్టిఫికెట్లు పొందడాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించి నిరోధించేట్లు తక్షణ కర్తవ్యంగా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీబీ రిజర్వేషన్లో చదువుకొని కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే బీసీఈలో దొంగ చాటున సర్టిఫికెట్లను పొందడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు, ఇందులో కొంతమంది రెవెన్యూ అధికారులు లంచాలు పుచ్చుకొని సరైన విచారణ జరపకుండానే బిసిబి ముస్లిం తేగ వారిని బీసీఈ లో సర్టిఫికెట్ ఇస్తున్నారని, దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరుతూ తన అభిప్రాయాన్ని బీసీ కమిషన్ ఎదుట వెల్లడించారు. తక్షణమే స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఎంఐఎం పార్టీ చేసిన విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో సైతం ఈసర్టిఫికెట్లు తప్పుదోవలో తీసుకోకుండా నిరోధించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు గులాం అహ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ,ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన అతిఫ్, ఖమరుద్దీన్, కోశాధికారి ఇబ్రహీం, కోకార్పొరేటర్లు అలీ బాబా, అజర్ దబీర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా విద్యార్థులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్





**కరీంనగర్ టౌన్, నవంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని శర్మ నగర్ బీసీ గురుకులలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు, ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడంతో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఓపెన్ మార్కెట్ లో అనేకంగా ధరలు పెరిగినప్పటికీ విద్యార్థుల మెస్ చార్జీలు పెరగలేదు, ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నేను విద్యార్థి నాయకుడిగా పిల్లలకు మెస్ చార్జీలు,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ వర్గాల తరుపున ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రిలకు ధన్యవాదాలు, డైట్ చార్జీలు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు పెరిగింది. 8నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు పెరిగింది, ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100కు పెంపు, కాస్మొటిక్ చార్జీలు 3నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు పెంపు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275కు పెంపు. బాయ్స్ 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు పెంపు, 8నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెరిగింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా భారీగా ధరలు పెంచడం జరిగింది. విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు ధర్నాలు చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి ధరలు పెంచుకునే వాళ్ళం. అధికారంలోకి వచ్చిన తరువాత మెస్ చార్జీలకు పెంపుతో పాటు ఆ బిల్లులు నాణ్యత గల వస్తువులు సరఫరా చేయడానికి బిల్లులు గ్రీన్ ఛానెల్ ద్వారా చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటున్నారు. 7లక్షల 65 వేల మందికి లాభం జరుగుతుంది. 19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టినం,దశాబ్ద కాలంగా మోడల్ స్కూల్ బదిలీలు లేకుండే వారి బదిలీలు చేపట్టాం. జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఆటల్లో రాణించేలా విద్యార్థులను స్పోర్ట్స్ టీచర్ తీర్చిదిద్దాలి. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్స్ వస్తున్నాయి,స్పోర్ట్స్ మైదానాలు వస్తున్నాయి. మీ ఊరికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోరావాలని. దీపావళి పండగ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్ సభ సభ్యులు, రాజ్య సభ సభ్యులు గురుకుల హాస్టల్ లను సందర్శించాలి. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా మీకు విజ్ఞప్తి చేస్తున్న మీ నియోజకవర్గాల్లో హాస్టల్ లో విజిట్ చేసి వారి సమస్యలు పరిష్కారం చేయండి. ప్రైవేట్ బిల్డింగ్ లో నడిచే గురుకులలకు 50 శాతం అద్దెలు చెల్లించాలి. 1020 భవనాల్లో 320 మాత్రమే ప్రభుత్వ భవనాలు, మిగిలినవి కిరాయిలో నడుస్తున్నాయి. ఇప్పటికే సగం అద్దెలు 100 కోట్లు రిలీజ్ చేశాం. బిల్డింగ్ లో ఉన్న సమస్యలు టాయిలెట్స్ ఇతర సమస్యలు క్లియర్ చేయండి. 40-50 నెలలుగా బిల్డింగ్ ల అద్దె పెండింగ్ లో ఉంటే దానిని మా ప్రభుత్వం క్లియర్ చేసింది, 7లక్షల కోట్లు అప్పు చేశారు. గతంలో ఎప్పుడూ జీతాలు వచ్చేదో తెలిసేది కాదు. ఇపుడు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్ ,జగిత్యాల మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్లు ,ఆర్సివో అంజలి ,ప్రిన్సిపాల్ వేణుగోపాల్, గురుకుల సిబ్బంది కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# డిఏ బకాయిలు ఒకే విడత ఏక మొత్తంలో చెల్లించాలి

**- స్టేట్ టీచర్స్ యూనియన్ కరీంనగర్**

**- సిపిఎస్ ఉద్యోగులకు పెన్షనర్లకు విడతల్లో చెల్లించడం దారుణం**



**రామడుగు, నవంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఆరు నెలలకు ఒకసారి విధిగా మంజూరు చేయవలసిన కరువు బత్యాన్ని ఆలస్యంగా మంజూరు చేయడం, ఐదు డిఏ లకు ఒకే డీ ఏ ను మంజూరు ఇవ్వడం బాధాకరమని, డీఏ బకాయిలు అందరికీ ఒకే విడతలో ఏక మొత్తంగా చెల్లించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రా చారిలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లకు సంబంధించి విడతలవారీగా 17 విడతల్లో చెల్లించడం దారుణమని ఇన్ స్టాల్ మెంట్ ప్రక్రియలోకి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను నెట్టి వేయవద్దని వారు కోరారు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున వెంటనే మరో రెండు డీయేలను సత్వరం మంజూరు చేయాలని,ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని వారు పేర్కొన్నారు.

# మాలల ఐక్యత అభివృద్ధి సమ్మేళనం విజయవంతం చేయండి

**రామడుగు, నవంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో కరీంనగర్ జిల్లా మాలమహానాడు నాయకులు కరీంనగర్ జిల్లా కేంద్రంలో 3వ తేది నాడు మధ్యాహ్నం 2గ పద్మనాయక ఫంక్షన్ హాల్ లొ జరిగే మాలల ఐక్యత అభివృద్ధి సభకి పెద్దసాంకేలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని నాయకులు కోరారు. మాల యువకులు, ఉద్యోగులు, మాల జాతి విద్యార్థులు, విద్య, ఉద్యోగలు, సామాజిక, ఆర్థిక, పరిశ్రమిక రంగాలలో వెనకబడిపోయాం అని ప్రభుత్వలు మాలలకు అన్యాయం చేస్తున్నాయి మరియు మాల జాతికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి, మాలలు గ్రామగ్రామన చైతన్యం



కావాల్సిన సమయం అని తెలియజేస్తూ... ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, ఎలుక అంజన్న, గంట శ్రీనివాస్, మొగురం రమేష్. తాళ్ల వెంకటేష్, మేడి మహేష్, మేడి అంజయ్య దామర సత్యం పండుగ భాను తేజ జవ్వాజి అజయ్ రామడుగు మండలం మాల మహానాడు అధ్యక్షులు పల్నాటి చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను మాల మహానాడు సీనియర్ నాయకులు కిషన్ చందర్ అంజయ్య తిరుపతి దేవేందర్ రవి మల్లేశం లచ్చిరాజంలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమిషన్‌లా బిసి కమిషన్

- కమిషన్ విచారణకు హాజరైనా సమయమివ్వలేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు



**కరీంనగర్,నవంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ కమిషన్ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ కాంగ్రెస్ కమిషన్‌లా తయారైందని ఆరోపించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్‌ను కోరాం. భారాస తప్ప ఇతర పార్టీల నుంచి ఎవరూ రాలేదు. కాంగ్రెస్, భాజపా నేతలు ఎందుకు రాలేదు? కొత్త కమిషన్ వేయాలని కోర్టు చెప్పిన తర్వాత అభిప్రాయ సేకరణ ఎందుకని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషన్ మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వస్తే మాట్లాడేందుకు సమయం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కమిషన్ ముందుకు రాలేదని, కమిషన్ మీద కాంగ్రెస్‌కు నమ్మకం లేదు కాబట్టే ఎవరు రాలేదని ఎద్దేవా చేశారు. డెడికేటెడ్ కమిషన్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సారు. కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు ప్రజలు అభిప్రాయాలు చెప్పేందుకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ కొనసాగనున్నది. వచ్చే నెల 13 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టనున్నది.కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కరీంనగర్‌లో బీసీ కమిషన్ బహిరంగ విచారణకు రాలేదని భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. బహిరంగ విచారణలో ఆయనతో పాటు భారాస నేతలు నిరసన తెలిపారు. కమిషన్ మీద కాంగ్రెస్ నేతలకు నమ్మకం లేనందునే ఎవరూ రాలేదన్నారు. 'బీసీ కమిషన్‌కు విలువ లేదని హైకోర్టు చెప్పింది. దాని మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వచ్చాం. కానీ మాకు మాట్లాడటానికి సమయం కూడా ఇవ్వలేదన్నారు.



# జమ్మికుంటలో ఐదు లక్షల కాపర్ వైర్ చోరీ

- **48 గంటల్లో చేదించిన పోలీసులు**

**రామడుగు,నవంబర్1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని జయంత్ ఇన్ఫ్రా కంపెనీ సంబంధించిన కాపర్ వైర్ గత రెండు రోజుల క్రితం చోరీకి గురికాగా సుమారు.4. లక్షల.50 వేల విలువగల కాపర్ వైర్లు దొంగిలించారు. నిన్న రాత్రి వీళ్ళు మళ్లీ చోరీకి యత్నించగా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీసులకు తారాసపడ్డ వీరిపై అనుమానం వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వీరిని విచారించగా గత రెండు రోజుల క్రితం మేమే ఈ దొంగతనానికి పాల్పడ్డామని ఈ చోరీకి హైదరాబాదు నుండి కొంత మంది మహిళలను డైలీ కూలీగా తీసుకువచ్చి ఈ కాపర్ వైర్లు దొంగిలించామని పోలీసుల విచారణలో తెలిపారు,




దొంగిలించిన వ్యక్తి. బాండవత్ సందీప్. ఎల్బీనగర్ లో ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. పరారీలో ఉన్న రెండవ వ్యక్తి పేరు బాలు. ఇతని స్వగ్రామం దేవరకొండగా పోలీసులు గుర్తించారు. కొనుగోలు చేసిన వ్యక్తి. హేమ కనకయ్య, ఇతనిది గజ్వేల్ స్వగ్రామం కాగా ప్రస్తుతం కీసర నాగారంలో నివసిస్తున్నాడు, జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, మాట్లాడుతూ వీరు ఎత్తుకెళ్లిన కాపర్ వైర్ రైల్వే డిపార్ట్మెంట్ కాంటాక్ట్ సొమ్ముగా గుర్తించామని చోరీకి సహకరించిన మహిళలను పరారీలో ఉన్న అతనిని కూడా త్వరలో పట్టుకుంటామని వారు తెలిపారు. ఈ దొంగతనం కేసును 48 గంటల్లో చేదించిన పట్టణ సీఐ వరగంటి రవి, ఎస్సై ఆరోగ్యం, ఐడి పార్టీ పోలీసులను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి, అభినందించారు.

# త్వరలోనే సిఎం రేవంత్ రెడ్డి ఔట్

- **తెలంగాణకు కొత్త సిఎం రాబోతున్నాడు**
- **బిజెఎల్పీ నేత ఎలేటి సంచలన వ్యాఖ్య**

**హైదరాబాద్,నవంబర్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయం అని బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిందన్నారు. కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సైతం రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. యేలేటీ. కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదన్నారు.



ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో.. ఖాళీగా తిరిగి వచ్చారన్నారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీ అంశాన్ని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బీజేఎల్పీ నేత వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని వారు తలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్తున్నారని పేర్కొన్నారు. నేరుగా కొంత మంది, మెయిళ్ల ద్వారా కొంతమంది, ఇతర మార్గాల ద్వారా మరికొంత మంది చేరవేస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మంత్రులు, అధిష్టానం నమ్ముతుందని.. ఇది సాధారణ ప్రజల్లోకి సైతం చేరిందన్నారు. సెలక్షన్, కలక్షన్, కరప్షన్ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానమని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆధారాలతో సహా వెళ్లినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. మూసీ, హైడ్రా మీద కాంగ్రెస్ అధిష్టానానికి అనేక అనుమానాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ కంటే ప్రమాదకరం అనే భావనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండా మీద మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు పూర్తి నివేదికను సోనియా గాంధీకి అందజేశారని అన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు అంశాన్ని పార్టీ అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి దాచిపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చారని బీజేఎల్పీ నేత గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీకి లక్షా యాభై వేల కోట్లు అని చెప్తే.. భట్టి విక్రమార్క దాన్ని ఖండించారని గుర్తు చేశారు. మూసీ, హైడ్రాల అంశంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. సీఎం రేవంత్ మాత్రం మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు.